జేపీసీకి భారీ సంఖ్యలో సూచనలు

వక్ఫ్ బోర్డు బిల్లుపై అనుకూల, ప్రతికూల వాదనలు

- 26 నుంచి ప్రధాన నగరాలలో సభ్యుల పర్యటనలు

న్యూఢిల్లీ : వక్ఫ్ బోర్డు (సవరణ) బిల్లు పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీపీ)కి దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ఈ-మెయిల్స్ రూపంలో 1.2 కోట్ల స్పందనలు అనుకూలంగాను, ప్రతికూలంగానూ వచ్చాయని తెలిసింది. ముసాయిదా బిల్లుపై అనుకూలంగా, వ్యతిరేకంగా అభిప్రాయాలు సేకరించేందుకు ప్రత్యర్థి గ్రూపులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాయి. బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జేపీసీ ఇప్పటికే అనేక సార్లు సమావేశమై తనకు అందిన సూచనలు, సలహాలను సమీక్షించింది. ఈ కమిటీలో పార్లమెంట్ ఉభయ సభలకు చెందిన ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లుతో సంబంధమున్న సమాజంలో వివిధ వర్గాల నుండి జేపీసీ ఈ-మెయిల్స్, లేఖల ద్వారా సూచనలు కోరింది.

గురువారం జరిగిన జేపీసీ సమావేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలు సాగాయి. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ వాదనలు వినిపించింది. అయితే పనమంద సమాజ్‌కు చెందిన కొందరు వ్యక్తులు బిల్లును సమర్థించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. తమ అభిప్రాయానికి మద్దతుగా జేపీసీకి వివిధ పత్రాలు జత చేస్తూ 75 వేల సూచనలు అందాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వీటన్నింటినీ పరిశీలించేందుకు లోక్‌సభ సచివాలయం నుండి 15 మంది అదనపు సిబ్బందిని రప్పిస్తున్నారు. వీరు ఈ-మెయిల్ స్పందనలు పరిశీలిస్తారు. అనుకూల, వ్యతిరేక అభిప్రాయాలుగా వాటిని విభజిస్తారు. జత పరచిన పత్రాలను కూడా వాటితో చేరుస్తారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, నిపుణులు, భాగస్వాములు, సంస్థల నుండి జేపీసీ గత నెలలోనే లిఖితపూర్వక సూచనలు కోరింది.

ప్రభుత్వాధికారులు, న్యాయ నిపుణులు, వక్ఫ్ బోర్డు సభ్యులు, కమ్యూనిటీ ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఈ నెల 26 నుండి ముంబయి, అహ్మదాబాద్, హైదరాబాద్, చెన్నయ్, బెంగళూరు నగరాలలో పర్యటించాలని జేపీసీ నిర్ణయించినట్లు తెలిసింది.

ఢిల్లీ సీఎం అతిశి బాధ్యతల స్వీకరణ

కేజ్రీవాల్ సీటును ఖాళీగానే ఉంచి పక్కనే మరో కుర్చీలో ఆశీనం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిశి మార్లెనా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సోమవారం నాడిక్కడ ఆమె ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో)లో సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. పార్టీ చీఫ్ కేజ్రీవాల్ కూర్చునే సీటును ఖాళీగానే ఉంచి, ఆ పక్కనే వేరే కుర్చీలో కూర్చుని విధులు నిర్వహించారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా తాను బాధ్యతలు చేపట్టానని, 14 ఏండ్ల పాటు రాముడు అరణ్యవాసం చేసిన సమయంలో అయోధ్య పాలన సాగించినప్పుడు భరతుడి మనోగతం ఎలా ఉందో తాను కూడా అలాంటి ఫీలింగ్‌తోనే ఉన్నట్టు చెప్పారు. రాముడి పాదుకలు సింహాసనంపై ఉంచి భరతుడు ఎలా పాలన చేశారో, అదే విధంగా రాబోయే నాలుగు నెలలు తాను ఢిల్లీ ప్రభుత్వ పాలన సాగిస్తానని తెలిపారు.

"కేజ్రీవాల్ తన రాజీనామాతో రాజకీయాల్లో హుందాగా ఎలా వ్యవహరించాలనే దానికి ఉదాహరణగా నిలిచారు. ఆయన ఇమేజ్‌ను దెబ్బతీయడానికి బీజేపీ చేయని ప్రయత్నం అంటూ లేదు. ఆయనపై తప్పుడు కేసులు బనాయించి ఆరు నెలల పాటు జైలులో ఉంచింది. ఫిబ్రవరి ఎన్నికల్లో తిరిగి కేజ్రీవాల్‌ను ప్రజలు గెలిపించుకుంటారని నమ్ముతున్నాను. అప్పటివరకూ ఆయన సీటు ఖాళీగానే ఉంటుంది" అని అతిశి చెప్పారు. గత మంగళవారం

కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో శనివారం నాడు ఢిల్లీ కొత్త సీఎంగా అతిశి ప్రమాణ స్వీకారం చేశారు.

సంక్షేమ హాస్టళ్లలో మీ పిల్లలను చదివిస్తారా?

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హాస్టళ్లలో బస చేసింది యాదికుందా!

- మెస్‌చార్జీలు పెంచకుంటే పేద పిల్లలకు పౌష్టికాహారమెలా?:సీఎం, మంత్రులను ప్రశ్నించిన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు
- సంక్షేమ భవన్ వద్ద మహాధర్నా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సంక్షేమ హాస్టళ్లలో తమ పిల్లలను చదివించే ధైర్యం సీఎంకు, మంత్రులకు ఉందా? అని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతగా హాస్టళ్లలో బస చేసింది సీఎంకు గుర్తుకు లేదా? అని నిలదీశారు. హాస్టల్లో మూడు నుంచి ఏడో తరగతి విద్యార్థికి రూ.950, ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి చదివే పిల్లలకు రూ.1100 ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. స్కారించే నెల మెస్‌చార్జి టిఫిన్ ఖర్చులకు కూడా సరిపోవనీ, మూడు పూటలా భోజనం ఎలా సాధ్యమవుతుందని నిలదీశారు. మెస్‌చార్జీలు పెంచకుండా పేద పిల్లలకు పౌష్టికాహారం అందించడం ఎలా? అరకొర తిండితో చదువుకోవడం ఎట్టా? అని నిగ్గదీశారు. సోమవారం హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్ వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మెస్‌చార్జీల పెంపునకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 810 హాస్టళ్లల్లో 64,834 మంది విద్యార్థులు అరకొర సౌకర్యాల మధ్య జీవిస్తున్నారని తెలిపారు. 173 హాస్టళ్లో ప్రయివేటు అద్దె భవనాల్లో విద్యార్థులు అనేక అసౌకర్యాలతో ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దె భవనాలకు కిరాయిలు చెల్లించకపోవడంతో రూ.12 కోట్లు బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. యజమానుల ఒత్తిడి రోజురోజుకి పెరుగుతోందని చెప్పారు. కాస్మోటిక్ చార్జీలు బాలికలకు రూ.75, బాలురకు రూ.62తో కనీసం సబ్బులు కొనేందుకు సరిపోవడం లేదని తెలిపారు. ఇక సర్ఫ్, నూనెలు, బొట్టు బిళ్లలు, షాంపూలు ఇట్లాంటి అవసరాలకు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. ఆరు నెలలుగా మెస్‌చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కళాశాల స్థాయి విద్యార్థుల మెస్ బిల్లులు 8 నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీ రూ. 2,500కు పెంచాలని కోరారు. డీఏహెచ్ విద్యార్థులకు 2021సం లో జీవో నెం 9 ద్వారా 6 నెలల పాటు రూ. 500 చొప్పున ఇచ్చి ఇప్పుడు నిలిపేయడం సరిగాదన్నారు. పాకెట్ మనీని రూ.2000లకు పెంచాలని డిమాండ్ చేశారు. కాస్మొటిక్ చార్జీలు బాలికలకు రూ.500లు, బాలురకు రూ.300 పెంచాలని కోరారు. హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. పెచ్చులూడుతున్న భవనాలకు తక్షణమే మరమ్మత్తులు చేయించాలని సూచించారు. విద్యార్థులకు 3 నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించాలనీ, హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక ఇన్‌చార్జిగా ప్రభుత్వ డాక్టర్‌ను నియమించాలని విన్నవించారు. సరిపడా మందులను అందుబాటులో ఉంచాలన్నారు. మెనూ టెండర్లను పిలవాలని కోరారు. దుస్తువులు, దుప్పట్ల కోసం టెండర్లు పిలిచి దీపావళి లోపు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. బాత్‌రూమ్, మరుగు దొడ్లు, మినర్‌వాటర్, గ్రంథా లయంలో పుస్తకాల వంటి కనీస సౌకర్యాలను కల్పించాలనీ, హాస్టళ్ల వద్ద రాత్రి సమయాల్లో సెక్యూరిటీగార్డులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీగా ఉన్న వార్డెన్ సహాయ సంక్షేమ అధికారి పోస్టులను భర్తీ చేయాలనీ, వార్డెన్ హాస్టల్‌కు సమీపంలో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. హాస్టళ్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. ప్రకాష్ కరత్, దుర్గం దినకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. దశరథ్, బి సుబ్బారావు పి.పరశరాములు, ఎం. మాణిక్యం రాజు, అంతటి కాశన్న, ఓరుగంటి సాంబయ్య, పి అశోక్, కె అశోక్, బి బాలకిషన్, లక్ష్మీదేవి, చెన్నయ్య, శ్రావణ్, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్లకు పరస్పర బదిలీలకు అవకాశమివ్వాలి

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్ఎంఎస్‌టీఎఫ్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మోడల్ స్కూళ్లలో ఉన్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్ఎంఎస్‌టీఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని సోమవారం హైదరాబాద్ లోని సచివాలయంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితోపాటు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి కొండయ్య నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. మోడల్ స్కూల్ టీచర్లకు పరస్పర బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు. సీనియార్టీ ఆధారంగా పీజీటీలను ప్రిన్సిపాళ్లుగా, పీజీటీలకు స్టైడింగ్ నిర్వహించాలని సూచించారు. టీజీటీలకు పీజీటీలుగా పదోన్నతి ఇవ్వాలని తెలిపారు. బదిలీలు, పదోన్నతుల వల్ల ఖాళీ అయిన పోస్టులను కొత్త నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 010 పద్దు కింద వేతనాలను చెల్లించాలని కోరారు. ఆరోగ్య కార్డులు లేదా మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు. కారుణ్య నియామకాలను చేపట్టాలని పేర్కొన్నారు. స్పౌజ్ పాయింట్లను సరైన పద్ధతిలో వినియోగించనందున వాటిని సరిచేసి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని తెలిపారు. సెకండ్ ఫేస్ టీచర్లకు నోషనల్ సర్వీసును కల్పిస్తూ వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని కోరారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి సానుకూలంగా స్పందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఎస్‌టీఎఫ్ ఉపాధ్యక్షులు క్రాంతికుమార్, కోశాధికారి రాధాకృష్ణ, కార్యదర్శులు సురేష్, నాగరాజు, శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.

రాడార్ స్టేషన్ నిర్మాణంపై పునరాలోచించాలి

- భావితరాల కోసం అడవులను కాపాడాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వికారాబాద్ జిల్లా పూడూరు సమీపంలోని దామగుండం అటవీ ప్రాంతంలో రాడార్ స్టేషన్ నిర్మాణంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుమారు మూడు వేల ఎకరాల్లో రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో లక్షల సంఖ్యలో చెట్లు, వన్యప్రాణులకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. అడవి ధ్వంసమై పర్యావరణానికి ప్రమాదం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

pnb Housing Finance Limited

కార్పొరేట్ కార్యాలయం: 9వ ఫ్లోర్, అంత్రిక్ష భవన్, 22, రెజి మార్గ్, న్యూఢిల్లీ-110001. PH : 011-23357171, 23357172, 23705414, Website : www.pnbhousing.com

బ్రాంచ్ ఆఫీసు: షాప్ నెం.17-18, రెండవ అంతస్తు, రాంనగర్, హన్మకొండ, వరంగల్-506001

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క రూల్ 8(1)సు అనుసరించి మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు/ల స్వీకరణ తేదీ/నోటీసు(ల) తేది నుండి 60 రోజుల్లోగా వారి ఖాతా ఎదురుగా పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా సంబంధిత రుణగ్రహీత/లను ప్రతి ఖాతాఎదురుగా పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు/లు జారీచేయబడినవి. రుణగ్రహీత/లు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తులను ప్రతి ఖాతాకు ఎదురుగా పేర్కొన్న తేదీలపై స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రధానంగా రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తి/ఆస్తులతో ఎవరైనా ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి రుణ ఒప్పందం ప్రకారం పేర్కొన్న మొత్తం & దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తుల విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 ఉప-సెక్షన్ (8) నియమాల క్రింద రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

క్ర సం.	బ్రాంచ్ పేరు	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు	డిమాండ్ నోటీసు తేది	బాకీపడిన మొత్తం	స్వాధీనంలోకి తీసుకున్న తేది	తనఖాపెట్టిన ఆస్తి వివరాలు
1.	HOU/ WRGL/ 0221/ 859184 బి.ఓ: వరంగల్ బి.ఓ: వరంగల్	శ్రీ.బత్తిని కట్టమల్లు తండ్రిసాయన్న బత్తిని, ఇ.నెం.552-867/1/బి, అరుణోదయ కాలనీ, రోడ్ నెం.1, గోపాల్‌పూర్, భీమారం, వరంగల్, తెలంగాణ-506001, ఇక్కడ కూడా: ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, తెలంగాణ ప్రభుత్వం, హన్మకొండ,హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506001 శ్రీమతి బత్తిని మంజుల, తండ్రి యెల్లయ్య నమ్మెట్ట, ఇ.నెం.552-867/1/బి, అరుణోదయ కాలనీ, రోడ్‌నెం.1, గోపాల్‌పూర్, భీమారం, వరంగల్, తెలంగాణ-506001.	16-08-2023	14.08.2024 నాటికి బకాయిలు రూ.61,99,319.27 (రూపాయలు అరవైఒక లక్షల తొంభైతొమ్మిదివేల మూడువందల వందొమ్మిది & ఇరవైఏడు పైసలు మాత్రమే)	18-09-2024 (లాంఛన ప్రాయంగా)	సెక్యూర్డు ఆస్తి వివరాలు: జాయింట్ సబ్-రిజిస్ట్రార్ వరంగల్ (ఆ.ఓ.) ద్వారా నిర్వహించబడిన భీమారం రెవెన్యూ గ్రామం, హసన్‌పర్తి మండలం, వరంగల్ అర్బన్ జిల్లా మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, వరంగల్ జిల్లా రిజిస్ట్రేషన్ పరిధిలోగల సర్వే నెం.608/బి, ఫ్లాట్ నెం.14(పార్ట్) & 15 (పార్ట్)లోని 192.00చ.గ.ల విస్తీర్ణంలోని 1104చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో జిడబ్ల్యుఎస్ ఇ.నెం.55-2-867/1/బి కలిగిన భాళీ స్థలంతో అరసి ఇంటి మొత్తం భాగం. దిగువ సరిహద్దులతో: తూర్పు: 15అ.ల వైడ్ రోడ్, పడమర: ఇ.నెం.55-2-867/1, ఉత్తరం: ఫ్లాట్ నెం.13 & 14 (పార్ట్), దక్షిణం: జి.పోతురాజు ఫ్లాట్ నెం.15 (పార్ట్)లో నిర్మాణంలోవున్న ఇల్లు (నెంబరు కేటాయించబడలేదు) .
2.	HOU/ WRGL/ 0222/ 964036	శ్రీమతి కట్టా భృతి తండ్రి విజయ్ కుమార్, ఇ.నెం.11-22-838-2, శాంతినగర్, హనంకొండ, వరంగల్, తెలంగాణ-506002. ఇక్కడ కూడా: వి కేర్ ఫిజియోథెరపీ క్లినిక్,1-7-655, పోస్టల్ కాలనీ, నుబేదారి, హన్మకొండ, వరంగల్-506002. శ్రీ.మొహమ్మద్ అబ్దుల్లా హెచ్/ఓ కట్టా భృతి, ఇ.నెం.11-22-838-2, శాంతి నగర్, హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506002. ఇక్కడ కూడా: వి కేర్ ఫిజియోథెరపీ క్లినిక్, 17 655, పోస్టల్ కాలనీ, నుబేదారి, హన్మకొండ, వరంగల్-506002., మెసర్స్ వి కేర్ ఫిజియోథెరపీ క్లినిక్, ప్రతినిధియైన దీని యజమాని: మొహమ్మద్ అబ్దుల్లా 1-7-655, పోస్టల్ కాలనీ, నుబేదారి, హన్మకొండ, వరంగల్-506002. అందరూ ఇక్కడ కూడా: ఫ్లాట్‌నెం.503,5వ అంతస్తు, అక్షరస్ ఎన్‌క్లేవ్, వడ్డేపల్లి రెవెన్యూ గ్రామం, హన్మకొండ మండలం, వరంగల్ అర్బన్ జిల్లా, ప్రశాంత్ నగర్, తెలంగాణ-506001.	08-09-2023	06-09-2023 నాటికి బకాయిలు రూ.40,89,979/- (రూపాయలు నలబైలక్షల ఎనబైతొమ్మిదివేల తొమ్మిదివందల డెబ్బైతొమ్మిది మాత్రమే)	18-09-2024 (భౌతికంగా)	వడ్డేపల్లి రెవెన్యూ గ్రామం, హన్మకొండ మండలం, వరంగల్ అర్బన్ జిల్లా, ప్రస్తుతం తన ప్రాంతాన్ని ప్రశాంత్ నగర్‌గా పిలుస్తున్నారు, వడ్డేపల్లి, హనకొండ వరంగల్ అర్బన్ జిల్లా మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, మరియు జిల్లా రిజిస్ట్రార్ వరంగల్ మరియు జాయింట్ సబ్-రిజిస్ట్రార్, వరంగల్ (అర్బన్) పరిధిలోని (283.00చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.719/ఎ) మరియు (1210.00 చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.640/బి/1లోని) ఇండే నెం.1-1-227/10లోని 1493.00 చ.గ.లు లేదా 1248.29 చ.మీ.ల విస్తీర్ణపు భాళీ స్థలంలోని నిర్మించిన స్ట్రీట్ ఫ్లాట్ ఐదు అంతస్తుతో "అక్షరస్ ఎన్‌క్లేవ్" పేరుఓ శీర్షకన నివాసిత అపార్ట్‌మెంట్ మొత్తం భాగం, దిగువ సరిహద్దులు. తూర్పు: మంజుల ఇ.నెం.1-1-229/16, పడమర: కె.రాంచందర్ రావు మరియు సోదరుడి భాళీ స్థలం, ఉత్తరం: 30 అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇప్పటికే ఉన్న దారి. మెమ్మూల్-బి: వడ్డేపల్లి రెవెన్యూ గ్రామం, హన్మకొండ మండలం, వరంగల్‌అర్బన్ జిల్లా, ప్రస్తుతం ప్రశాంత్‌నగర్ అని పిలువబడే ప్రాంతం వడ్డేపల్లి, హన్మకొండ, వరంగల్ అర్బన్ జిల్లా గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మరియు జిల్లా రిజిస్ట్రార్ వరంగల్ మరియు సబ్-రిజిస్ట్రార్ వరంగల్ (అర్బన్)లోగల 1493 చ.గ.లకుగాను 62.60 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతో కలిపి (ఒకకార్ కొరకు అకామోడేషన్) చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు 1302 చ.అ.ల (ఉమ్మడి కారిడార్ మరియు బాల్కనీలతోకలిపి) ఫ్లింత్ ఏరియాతో ఇక్కడ జతచేసిన షెడ్యూల్ 'ఎ'లో మరింత స్పష్టంగా వివరించిన "అక్షరస్ ఎన్‌క్లేవ్"గా తెలిసిన నివాసిత అపార్ట్‌మెంట్‌లోని ఐదవ అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నెం.503 మొత్తం. కింది సరిహద్దులతో: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: టాల్-లాట్ ఏరియా, ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై

ప్రదేశం: వరంగల్, తేది: 23-09-2024 అధీకృత అధికారి, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4ఎ/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదవగల 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్‌లిమిటెడ్** (TCHFL)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువపేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ వున్నది" & అదిఅక్కడ అలాగే" మరియు "వున్నది వున్నట్టుగా" 10-10-2024న** విక్రయించబడుతుంది. రిజర్వుధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరు విషయంలో, సదరుసెక్యూర్డ్ అసెట్/ఆస్తిని ఇ-వేలం ద్వారా **సదరు 10-10-2024న మ.2.00గం.లకు** విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా: **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**, డోర్‌నెం.54-15-4ఎ/1, 5వఅంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **09-10-2024న సా.5.00గం.ల వరకు లేదా ముందుగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.**

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ వున్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెం. మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
1.	TCHHL083700100100413 & TCHIN083700100104971 & TCHHL083700100113489 & TCHIN083700100114299	శ్రీ తిరుమల దేవండ్ల, శ్రీమతి దేవండ్ల ఈశ్వరి	అగ్రిమెంట్ నెంబర్ TCHHL0837000100104413 కింద మీ బకాయి మరియు చెల్లించాల్సినవి రూ.11,65,165/- మరియు అగ్రిమెంట్ నెంబర్ TCHIN0837000100104971 కింద మీ బకాయి మరియు చెల్లించాల్సినవి రూ.48,660/- మరియు అగ్రిమెంట్ నెంబర్ TCHHL0837000100113489 కింద మీ బకాయి బరియు చెల్లించాల్సినవి రూ.34,93,740/-మరియు అగ్రిమెంట్ నెంబర్ TCHIN0837000100114299 కింద మీ బకాయి మరియు చెల్లించాల్సినవి రూ.2,26,567/- మరియు అగ్రిమెంట్ల క్రింద మీరు చెల్లించాల్సిన మొత్తం రూ.49,34,132/- & 20-01-2023	ఫ్లాట్ నెం.25& 26, రూ. 10,90,000/- (రూపాయలు పదిలక్షల తొంబై వేలు మాత్రమే)	ఫ్లాట్ నెం.25 & 26. రూ. 1,09,000/- (రూపాయలు ఒక లక్ష తొమ్మిదివేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి నెం.1: మౌర్డాడ్ గ్రామం మరియు మండలం, జిల్లా: నిజామాబాద్, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా: భీంగల్, రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ లిమిట్స్‌లోపు, గ్రామ సచివాలయం: మౌర్డాడ్, ఎం.పి.పి: మౌర్డాడ్, జెడ్.పి.పి.నిజామాబాద్ వద్దగల పూర్తి ఫ్లాట్ ఏరియా: (18'0" × 55'-0")= 990.00 చదరపు అడుగులు లేదా 110.00 చదరపు గజాలు లేదా 91.97 చదరపు మీటర్ల విస్తీర్ణంతో సాయిబాబా టెంపుల్ దగ్గర, 9వ బ్లాక్‌లో